APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 20-11-2024 | సంపుటి : 15 | సంచిక : 135 | పేజీలు : 12 | వెల : 5/-



జిల్లా మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. తన కుమారుడు పురాణం కౌశిక్ వివాహ ఆహ్వాన పత్రికను మొదటి ముఖ్యమంత్రికి అందజేశారు.
- నీలగిరివార్త, ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్



పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ విశాఖజిల్లా పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి కెవి సూర్యనారాయణ అన్నారు. మల్కాపురం, శ్రీహరిపురంలో ఇందిరాగాంధీ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. జీవీఎంసీ హాస్పిటల్లో పాలు,బ్రెడ్,పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎండి రజియా బేగం,ఎర్రయ్య, రమణ, శ్రీనివాసరావు,మున్నా,సబ్బవరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.
- నీలగిరివార్త, బ్యూరో ఇన్చార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్)



# ఇందిరమ్మ అంటే ఇండియా

- గన్నవరం గొల్లు కృష్ణ
- ఇండియా అంటే ఇందిరమ్మ : వెలిశాల సుబ్రహ్మణ్యం
- గన్నవరంలో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు

**బ్యూరో ఇన్చార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త :**

భారతదేశపు తొలి మహిళా ప్రధాని ఉక్కుమనిషి స్వర్గీయ ఇందిరా గాంధీ 127 వ జయంతి సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఆదేశానుసారం గన్నవరం నియోజకవర్గంలోఅసెంబ్లీ కో.ఆర్డినేటర్ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు " గొల్లు కృష్ణ " ఆధ్వర్యంలో స్థానిక మూడు బొమ్మల కూడలి వద్ద ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోన్నే జాతీయ నాయకులైన దేశం మొదటి ప్రధానమంత్రి "పండిత్ జవహర్ లాల్ నెహ్రూ" ,కు దేశ ప్రధాని స్వర్గీయ "రాజీవ్ గాంధీ"ల విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు.అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో " గొల్లు కృష్ణ " మాట్లాడుతూ " ఇండియా అంటే ఇందిరమ్మ"ని,"ఇందిరమ్మ అంటే ఇండియా" అని ఆయన కొనియాడారు.దేశ ప్రధానిగా ఇందిరమ్మ కొనసాగే సమయంలో దేశంలోని పేద వారందరికీ భూమిని పంచి ఇచ్చి వారి జీవితాల్లో సంతోషాలు నింపారని యుద్ధభూమిలో సైతం పాల్గొన్న "ధీరవనిత " అని కొనియాడారు. అలాగే అనేక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఇందిరమ్మకు ఈ సందర్భంగా నివాళులు అర్పించడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ పెనమలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "వెలిశాల సుబ్రహ్మణ్యం",చోడవరపు "విజయ్ కుమార్",కృష్ణాజిల్లా మహిళా నాయకురాలు "ఝాన్సీ రాణి", "షేక్ చాన్ బాషా",బాపులపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు "నండూరి శ్రీనివాస్",ఉంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు "వెంకటేశ్వరరావు",విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు " రౌతు రాంబాబు", స్థానిక నేతలు "గొట్టాపు హరికృష్ణ","గొట్టాపు కృష్ణ","ఉమామహేశ్వరరావు",ఎస్ లక్ష్మణరావు,చిన్నంశెట్టి వెంకటచలం,గొల్లు అప్పారావు,గొల్లు ఉమామహేశ్వరరావు,గొల్లు సూర్యనారాయణ,గొట్టాపు సన్యాసి,గొట్టాపు వెంకటరావు,ఈదుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం

- ప్రజా కవి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభం.
- కాళోజీపై నిర్మించిన లఘుచిత్రం వీక్షించిన ముఖ్యమంత్రి.



**వరంగల్బ్యూరో - నీలగిరివార్త :**

అద్భుతం ఆవిష్కృతమైంది కలలు కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఓరుగల్లు కళామతల్లి శిఖలో మరో మణిహారం తొడిగారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ప్రజలు కళాకారులు కళాభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాళోజి కళాక్షేత్రం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు పోలీసు గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి హనుమకొండ కూడా గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 2.30 కి చేరుకున్నారు. అక్కడ నుండి నేరుగా కాళోజి కళాక్షేత్రానికి చేరుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో కలిసి ముందుగా ప్రముఖ కవి కాళోజి నారాయణరావు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపణలు ప్రారంభోత్సవాలు ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా చేశారు. అనంతరం కలాక్షేత్ర భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అక్కడ నుండి నేరుగా కాళోజీ కళాక్షేత్ర భవన క్రింది అంతస్తు లో కాళోజి నారాయణరావు వ్యక్తిగత జీవితంలోని ప్రత్యేక క్షణాలను ప్రతిబింబించే ఫోటోలు, పురస్కారాలు, వ్యక్తిగత వస్తువులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ ని ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాళోజి ఫౌండేషన్ ప్రతినిధులు వీఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాస్ రావులు ముఖ్యమంత్రికి కాళోజి జీవితం అక్కడి వస్తువుల గురించి వివరించగా ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆడిటోరియం లో కాళోజి జీవిత విశేషాలతో నిర్మించిన లఘు చిత్రాన్ని కాళోజి ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి విక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపషయ్య నవీన్ ట్రస్ట్ సభ్యులు ముఖ్యమంత్రికి పుష్పగుచం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆడిటోరియం బయట ఇందిరా ఫెలో షిప్ సభ్యులు, స్థానిక పార్టీ ప్రజా ప్రతినిధులను ముఖ్యమంత్రి కలిశారు. అక్కడ నుండి నేరుగు ఆర్ట్స్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మధ్యాహ్నం 3.35 ని బయలు దేరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ రాజకీయ సలహాదారు కె. కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మధుసూధనాచారి, గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవురి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంఏ యుడి ప్రిన్సిపాల్ సెక్రెటరీ దానా కిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, లు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపన వివరాలు:**

- కాళోజి కళాక్షేత్రం ప్రారంభం - 90కోట్లు
- అండర్ డ్రైనేజీ వ్యవస్థ శంఖుస్థాపన - 4170 కోట్లు
- నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం - 12 లక్షలు
- నయీమ్ నగర్ బ్రిడ్జి ప్రారంభం - 8.30 కోట్లు
- వరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన - 3 కోట్లు
- పాలిటెక్నిక్ కళాశాల శంఖుస్థాపన - 28 కోట్లు
- కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఆర్ ఆర్ లేఔట్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు శంఖుస్థాపన - 863 ప్లాట్లు, 5 లక్షల ఏ 43.15 కోట్లు
- ఫ్లడ్ డ్రైనేజీ సిస్టం - 160.3 కోట్లు
- కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ టౌన్షిప్ ఆవరణలో పిహెచ్సి , ప్రైమరీ స్కూల్, పశు వైద్యశాల శంకుస్థాపన - 13 కోట్లు
- వరంగల్ పట్టణం రహదారుల అభివృద్ధి శంకుస్థాపన - 49.50 కోట్లు
- పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్డు 4 లైన్ల విస్తరణ - 65.0 కోట్లు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో మౌలిక సదుపాయల కల్పనకు శంకుస్థాపన - 11.6 కోట్లు
- వరంగల్ ఎల్బి నగర్లో ఉర్దు భవనం శంకుస్థాపన - 1.50 కోట్లు.

# బిర్సా ముండా జాతీయ అవార్డ్ గ్రహీత పులుగుజ్జు సురేష్







- గిరిజనుల ఆత్మబంధువు : పులుగుజ్జు సురేష్
- అపురూపం ఆదివాసీల సంస్కృతి : పులుగుజ్జు సురేష్
- చదువుతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యం : పులుగుజ్జు సురేష్

**న్యూఢిల్లీ బ్యూరో- నీలగిరివార్త :**

పరిసరాలతో సమన్వయం చేసుకుంటూ ఎలా జీవించాలో,మన సంస్కృతి ఎంత గర్వకారణమైనదో భగవాన్ బిర్సా ముండా బోధించారు.అదే స్ఫూర్తితో,ఆయన కలలను సాకారం చేస్తూ..గిరిజన ప్రజల సాధికారత కోసం " మూడు దశాబ్దాలుగా " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా ఆశయ సాధనలో భాగంగా "అపురూపం ఆదివాసీల సంస్కృతి" అంటూ బాహ్య ప్రపంచానికి చూపుతూ, "చదువుతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యం " అని బలంగా నమ్మిన సిద్ధాంతంతో అలుపెరగని పోరాటం "గిరిజనుల ఆత్మబంధువు"గా కీర్తించబడిన " పులుగుజ్జు సురేష్ " కు ఆయన చేసిన సామాజిక సేవ కార్యక్రమాలకు సమాజంలో ఆదిమ గిరిజనులకు నేడు వెలుగులు నింపిన నిత్య శ్రామికున్ని గుర్తించి సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వమే కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి " జుయల్ ఓరాం " నవంబర్ 17న ఢిల్లీలో " బిర్సా ముండా " జాతీయ అవార్డును " పులుగుజ్జు సురేష్ "కు ప్రధానం చేయడం ప్రకాశంజిల్లా వాసులుకు గర్వించదగ్గ విశేషం.. ఈ పరిణామంతో పశ్చిమ ప్రకాశం జిల్లాకు "దేశవ్యాప్తంగా గుర్తింపు" లభించిందన్ని సామాజిక రాజకీయ మేధావులు కొనియాడారు.ఈ సందర్భంగా " బిర్సా ముండా " జాతీయ అవార్డు గ్రహీత " పులుగుజ్జు సురేష్ "తో న్యూఢిల్లీ నీలగిరి వార్త బ్యూరోతో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ చుట్టూ దట్టమైన అరణ్యం..కొండకోనల మధ్య ఆవాసం..సంప్రదాయాలు,కట్టుబాట్లతో జీవనం..విలక్షణమైన ఆహార్యం..గొప్ప ఐక్యత,అడవితల్లి ఒడిలో నిత్యం ఒదిగి సాగే పయనం..ఇలా ప్రత్యేక జీవనశైలి ఆదివాసీల సొంతమన్నారు.వాళ్లే దేశానికి మూలవాసులంటూ,నీతినిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న గిరి మాణిక్యాలు,వారి సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ భవిష్యత్తు పై కోటి ఆశలు పెట్టుకుని,మనుగడ సాగిస్తున్న అడవి బిడ్డలన్నారు.దేశవాసులకు అనేక ఉత్పత్తులను అందిస్తూ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వారి పై కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయంటూ ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే దేశవ్యాప్తంగా ఉన్న ఎస్టి సామాజిక వర్గానికి చెందిన ఎరుకలు,యానాదులు, లంబాడీలు, చెంచులు,బుడబుక్కల,ఇతర సంచార, విముక్త ఆదిమ జాతుల్ని సంఘటితంచేసి వారిలో చైతన్యం కోసం,వారి హక్కుల సాధన కోసం "పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా" నిత్యం శ్రమిస్తూనే ఉంటుందంటూ ఆయన పేర్కొన్నారు.



# 25న చలో హైదరాబాద్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి- నీలగిరివార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి బీసీ భవన్ దేవునిపల్లి నందు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ ఏర్పాటుచేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రవర్కింగ్ అధ్యక్షులు నీలా వెంకటేశం నాయకత్వంలో మాట్లాడారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్.కృష్ణ అన్న ఆధ్వర్యంలో 25 నవంబర్ 2024 నాడు హైదరాబాద్, రవీంద్రభారతిలో బీసీ ల సమరభేరి సభ కరపత్రాలను ఆవిష్కరించి బిసి నాయకులు తరలి రావాలని కోరినారు. ఈ సమావేశానిక నాయకులు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బీసీ రక్షక దళ చైర్మన్ ఉదయ్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత, మంజుల బొమ్మెర రాజయ్య, రాజీవ్ ఇర్ఫాన్, సంగయ్య, గుణధీర్, రాజు గోపాల్ పాల్గొన్నారు.

# నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**వరంగల్ బ్యూరో - నీలగిరివార్త :**

వరంగల్ నగరంలో నూతంగా ఏర్పాటు చేసిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో వర్చువల్ విధానంతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రి కి పుష్పగుచ్చాలను అందజేశారు. అనంతరం ములుగు రోడ్డు లోని ఇండస్ట్రీయల్ ఏరియాలో నూతనంగా నెలకొల్పబడిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ భవనం నుండి అధికారికంగా కార్యకలాపాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈ నూతన నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తొలి డి.ఎస్పీ బాధ్యతలు చేపట్టిన సైదులుని నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు ఎస్పీ సాయి చైతన్య అభినందించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ తెలంగాణ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ప్రధాన లక్ష్యమని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ విభాగం ఆధ్వర్యంలో వరంగల్ లో నూతనంగా నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు



చేయడం జరిగిందని. ముఖ్యముగా వరంగల్, ఖమ్మం కమిషనరేట్ పరిధితో పాటు ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను నియంత్రణ చేయడంతో పాటు విద్యార్థులకు బాల్యం నుండి మత్తు పదార్థాలపై కల్పించడంటో పాటు, డ్రగ్స్ వినియోగం, అమ్మకాలు పాల్పడటం ద్వారా జరిగే అనర్ధాలపై విద్యార్థులు, ప్రజలకు అవగహన కల్పించడం జరుగుతుందని.. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ లో ఒక డి. ఎస్పీ, ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లు, ముగ్గురు ఎస్. ఐలు, నాలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, ఏడుగురు కానిస్టేబుళ్ళు పనిచేస్తారని. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని నార్కోటిక్స్ డైరెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమం ఇన్స్ స్పెక్టరు రవిందర్ అధికారులు పాల్గొన్నారు.





## చిన్న దోర్నాల, జమ్మి దోర్నాల గ్రామాలలో పొలం పిలుస్తుంది







**పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 19.**

పెద్దదోర్నాల మండలం లోని చిన్న దోర్నాల, జమ్మి దోర్నాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగు చేసిన మినుము, కంది, జొన్న పంటలను క్షేత్ర పర్యటన నిర్వహించి పంటలపై అవగాహన రైతులకు కల్పించడం జరిగిందన్నారు. మినుము పంటలో ఆకు ముడత పురుగు నివారణ కొరకు క్లోరై సిరి పోస్ 3 ఎం.ఎల్.మరియు వేప నూనె5 ఎం. ఎల్. ఒక లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. వేప గింజల కషాయం తయారు చేయు విధానం గురించి రైతులకుఅవగాహన కల్పించడం జరిగింది. ర బి, కాలంలో సాగు చేసిన పంటలకుఈ పంట నమోదు చేసుకోవాలనిరైతులకు తెలియజెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం క్రింద మినుము,జొన్న,మొక్కజొన్న, వరి ఎండు మిరప, శనగ పంటలకు , పంట పంట బీమా పథకం సిఎస్ సి15-12-2024 వ తేదీ లోపల రైతులు నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ. ఈ.ఓ. ఏ చైతన్య కుమార్, వి. ఏ.ఏ .ఎం. రాజేంద్రప్రసాద్, గ్రామ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాఖ దోర్నాల గ్రంధాలయం నందు 57వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు.

**ఘనంగా ఇందిరా గాంధీ,107వ జయంతి**





**పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 19.**

ప్రకాశం జిల్లా, దోర్నాల మండలం, శాఖ దోర్నాల గ్రంధాలయం నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఇందిరా గాంధీ107 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి సి.హెచ్.విజయలక్ష్మి ప్రిన్సిపాల్,ఏ.పి.టి.డబ్ల్యూ.ఎస్ స్కూల్ బి.సరస్వతి భాయ్,ఉపాధ్యాయురాలు,తులసి బాయ్,ఉపాధ్యాయురాలు, ఎం ప్రేమ చందు,ఉపాధ్యాయులు,ఇందిరాగాంధీ చిత్రపటానికిపూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఏ.పీ.టీ. డబ్ల్యూ ఆర్ఎస్కూల్ దోర్నాల చేతకబాడీ,మ్యూజికల్ చైర్స్,పాటల పోటీల ను పీఈటి ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథ పాలకుడు దొండపాటి, వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానమంత్రి, ఇందిరా గాంధీ అన్నారు.శ్రీమతి ఇందిరా గాంధీ107 వజయంతిని ఘనంగా జరుపుకున్నామన్నారు.ఇందిరా గాంధీ చేసిన సేవలనుగురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు,విద్యార్థిని విద్యార్థులు ప్రజలుతదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై సైబర్ క్రైమ్ ఇతరత్రా నేరాలపై అవగాహన

**పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 19.**

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో, విద్యార్థిని, విద్యార్థులకు, సైబర్ క్రైమ్ పై ఎస్ ఐ. వి. మహేష్ అవగాహన కల్పించారు, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్లు వచ్చినట్లయితే, వారికి మన చిరునామా గాని, ఫోన్ ఓ.టీ.పీ.లు గాని చెప్పరాదనిసూచించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు శిరస్రానం, ( హెల్మెంట్ ) తప్పనిసరిగా ధరించాలని అన్నారు. హెల్మెట్ ధరించినట్లయితే రోడ్డు ప్రమాదం జరిగినప్పటికీ స్వల్ప గాయాలతో బయటపడి తలకు బలమైన గాయాలు తగలకుండా, ప్రాణాలను కాపాడుకోవచ్చునని అన్నారు. కౌమార దశలోని బాలికలు మరింత జాగ్రత్తగా అపరిచితుల వ్యక్తులను గమనించి వారు ఎలాంటి భావనతో ఉన్నారు, గమనించి పెద్దలకు తెలపాలని ఎస్ ఐ.వి. మహేష్ అన్నారు. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ ( సోషల్ ఈవిల్స్ ) చెడ్డ స్వభావం కలిగిన వారి ప్రభావలన కలిగిన నష్టాలను విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల ఎస్సై వె లగా. మహేష్. ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సొంటి.వెంకట నారాయణరెడ్డి, ఏ.ఎస్.ఐ. రమణారెడ్డి, యోగ ఉపాధ్యాయులు ప్రేమ చందు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు చూపిస్తే ఎన్నికల్లో పోటీ చేయను : పుట్లూరి కొండారెడ్డి

**దర్శిలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి నిర్వహణ...**

**జయంతి మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు...**

**బ్యూరో ఇన్చార్జి(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**



భారత తొలి మహిళా ప్రధాని ఉక్కుమహిళ "ఇందిరాగాంధీ" జయంతి వేడుకలను దర్శి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ దర్శి అసెంబ్లీ ఇన్చార్జి,మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి " పుట్లూరి కొండారెడ్డి " పాల్గొన్నారు. ముందుగా ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో దర్శి అసెంబ్లీ ఇన్చార్జి పుట్లూరి కొండారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ సంస్కరణలతోటి భారతదేశ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.అలాగే ఇందిరాగాంధీ తీసుకున్న అనేక విప్లవాత్మక నిర్ణయాలతోటి నాడు భారతదేశ మనుగడ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలతో ప్రజల నెత్తిన టోపీ పెట్టిందన్నారు, సుమారుగా ప్రభుత్వం అధికారం చేపట్టి 8 నెలలు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు చేయలేకపోవడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నాడు చంద్రబాబుకు కాంగ్రెస్ పార్టీన్నే రాజకీయంగా ఓనమాలు నేర్పింది అంటూ, ఏన్నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగినంత కాలం పార్టీ చూడకుండా,కులం చూడకుండా, మతం చూడకుండా ప్రతి నిరుపేదకు కుటుంబానికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిన ఘనత ఒక ఇందిరమ్మ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని సత్వరమే రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పక్కా గృహాలను మంజూరు చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా సరే ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాలను చూపిస్తే తాను మళ్లీ వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా పోటీచేయబోనని దర్శి నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి,మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి " పొట్లూరి కొండారెడ్డి " ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్నికీ సవాల్ విసిరారు.ఈ కార్యక్రమానికి దర్శి మండల పార్టీ అధ్యక్షులు కర్నా.పుల్లారెడ్డి,తాళ్లూరి మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల సాయికృష్ణ,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నియోజకవర్గ ఇన్చార్జి వల్లెపు.శంకర్ ,కిసాన్ సెల్ మండల పార్టీ అధ్యక్షులు కర్నా రమణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## " ఎర్రగొండపాలెంలో " ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం : షేక్ .ఖాసీంసా**

**దేశంలోని పేదల ఆకలి తీర్చిన "ఇందిరాగాంధీ" : గాలి వెంకట్రామిరెడ్డి**

**సంక్షేమ పథకాలకు ఆధ్యురాలు ఇందిరాగాంధీ : షేక్ అబ్దుల్ ఖలీల్**

**ఇందిరమ్మ రాజ్యం దేశానికి ఆదర్శం : ప్రవీణ్ కుమార్**

**కాంగ్రెస్ తోనే ఇందిరమ్మ రాజ్యం : పోలు మరియమ్మ**

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**

మాజీ ప్రధాని,భారతరత్న అవార్డు గ్రహిత " ఇందిరాగాంధీ " జయంతి సందర్భంగా ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు " షేక్ ఖాసింసా " నేతృత్వంలో ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా నాయకులు " గాలి వెంకట్రామిరెడ్డి " పాల్గొన్నారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మండల పార్టీ అధ్యక్షులు " షేక్ ఖాసింసా " బాధ్యతలు నిర్వర్తించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి మహిళా ప్రధానిగా దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు.గరిబీ హఠాఓ అనే నినాదంతో పేదలకు సంక్షేమ ఫలాలను అందించారన్నారు.బ్యాంకులను జాతీయం చేయడంతో పాటు జమిందారి వ్యవస్థను రద్దు చేసి వెట్టి చాకిరీ నిర్మూలనకు కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమం ముఖ్యఅతిథి " గాలి వెంకట్రామిరెడ్డి " మాట్లాడుతూ గరిబీ హఠావో నినాదంతో దేశంలోని నిరుపేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు.తదుపరి కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి " షేక్ అబ్దుల్ ఖలీల్ " మాట్లాడుతూ దేశంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదరిక నిర్మూలనకు కృషి చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ అంటూ ఆమెను కొనియాడారు.

అనంతరం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు " అన్నలదాసు ప్రవీణ్ కుమార్ " మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని స్ఫూర్తిదాయకమైన పాలన అందించారని దేశానికే కాదు ఇందిరాగాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయులని ఆయన పేర్కొన్నారు. చివరగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు " పోలు మరియమ్మ " మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమవుతుందని,ఏపీకి ప్రత్యేక హోదా దక్కించుకోవాలంటే కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా విజయకేతనం ఎగరవేస్తేనే మన రాష్ట్ర ప్రజల తలరాతలు మారుతాయి అంటూ, తద్వారానే రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి,సంక్షేమం చిరకాల ఆంక్షలు నెరవేరుతుందంటూ ఆమె ఘంటాపథంగా పేర్కొ న్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రువ్వల శ్రీనివాసులు, కిసాన్ సెల్ నాయకులు గోగంటి ప్రభాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మహిళా నాయకురాలు మేంద్రగుత్తి శకుంతల,పోలా అమల,నూతనంగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పోలిశెట్టి శ్యామల, ఎస్సీ సెల్ మహిళా నాయ కురాలు గార్లపాటి ఏసు మరియమ్మ, గార్లపాటి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.



## చెంచు గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలి

**పది లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి.**

**దాసరి గురువయ్యకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.**

**పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 19.**



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, చెంచు గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలని, దాసరి గురువయ్యకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, యాక్సిడెంట్లో మృతి చెందిన చెంచు గిరిజన కుటుంబా నీ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం మంగళవారం కోరారు. కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు వై.ఆశీర్వాదం మార్కాపురం ప్రభుత్వ హాస్పటల్ కు వెళ్లి పరిశీలించారు. ఎన్నో ఏళ్లుగా చెంచు గిరిజనులు ఘాట్ రోడ్ లో యాక్సిడెంట్లు లో మరణిస్తున్నారని అన్నారు. అయితే ఇటీవల చెంచు గిరిజన కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లగా చెంచు గిరిజనులు ఎలా చనిపోయారని అడగగా, దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రిలో నా భార్య కానుపు కావడంతో నేను మా అమ్మ చెల్లెలు, నాకు చిన్నమ్మ, పల్లవిని మోటార్ సైకిల్ మీద వెళుతుండగా లారీ వచ్చి పల్సర్ బైక్ ని గుద్దిందని మా చిన్నమ్మ చెల్లెలు మృతి చెందారని చెప్పడం జరిగిందని వై.ఆశీర్వాదం ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. దోర్నాల మండల పరిధిలో ఉన్న చిలక చర్ల చెంచు గూడెం, నందిగూడెం నివాసతుడు దాసరి గురవయ్య, తన భార్య కోసం చెల్లి చిన్నమ్మతో కలిసి బైక్ పైన దోర్నాలకు వెళుతున్న క్రమంలో ఆత్మకూరు ఘాట్ రోడ్డు, వెలుగొండ ప్రాజెక్టు సమీపం లో లారీ ఢీకొని అక్కడికక్కడే దాసరి నాగమ్మ ఆశ వర్కర్ గా పనిచేస్తున్నది, కుమార్తె పల్లవి అక్కడికి అక్కడే మృతి చెందారు. దాసరి.గురవయ్యకు రెండు కాళ్లు, చేతులు, విరగడంతో మార్కాపురం నుండి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అయితే పరిస్థితి కూడా విషమంగా ఉందని ఎడమ కాలు సర్జరీ చేయాల్సి వస్తుందని డాక్టర్ నిర్ణయించాలని తెలిపారు. గిరిజన నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అదేవిధంగా చనిపోయిన ఆమెకు కుటుంబానికి,10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి అండగా నిలబడాలని శ్రీశైలం ఐటీడీఏ పీవో, ప్రకాశం జిల్లా కలెక్టర్ లు,మంచి మనసుతోలు చనిపోయిన గిరిజన కుటుంబాన్ని పెద్ద మనసుతో ఆదుకోవాలని కొమరం భీమ్ ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం కిరణ్, వెంకటేష్,వీరయ్య,అల్లూరి సీతారామరాజు నాయకులు ధ్వంసం. వెంకటేష్, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. చనిపోయిన గిరిజన మహిళ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య పార్టీ నాయకులు**

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుపుకోవడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ. ఇందిరాగాంధీ పేద ప్రజలకు ఎన్నో సేవలు అందించి ఉన్నత స్థాయిలోకి తీసుకువచ్చిన ఇందిరాగాంధీ జయంతి నీ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు పేద కుటుంబాలు ఇండ్లు భూములు అనేక పథకాలు అందించిన కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సుఖసంతోషాలుగా ఉండేవారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేవిధంగా ముందుకు సాగుతుందని .పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తలారి శేఖర్, సంజీవరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదిగ రామకృష్ణ, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు వెంకటేశం, సంగమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు



## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహా రుద్రాభిషేకం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం బొమ్మల గుడిలో కార్తీక మాసం మూడో సోమవారం ప్రదోష సమయంలో శివునికి రుద్రాభిషేకం అనంతరం లక్ష బిల్వార్చన కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు కాపర్తి శంకర్ శర్మ శివశర్మ రాజేందర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కంటే అధ్యక్షులు వగిలి శెట్టి అనిల్ కుమార్ ఆలయ మాజీ ధర్మకర్త కొండూరు శివప్రసాద్ దంపతులు నాగపురి అశోక్ గౌడ్ కోల శ్రీధర్ దంపతులు కోల మధు దంపతులు పొగాకు సందీప్ గౌడ్ ఆలయ సేవకులు. పుప్పాల సంజవ్ కుసుమ రమేష్ బొమ్మల శ్వేత కాల్వ సుధారాణి పంచనగిరి లావణ్య గోగీకారి శ్రీకాంత్ దున్నాల సాయి రాజేష్ టింగిలి కార్ హేమంత్ కల్వ శిరీష కల్వ పద్మావతి. మిట్టపల్లి రాణి కూరపాటి పద్మావతి ఆడెపు స్వాతి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీర్థప్రసాదాలు భక్తులకు పంచడం జరిగినది.

## ఇందిరా గాంధీ ఆశయాలను సాధిద్దాం

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 19:
మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఇందిరా గాంధి జయంతిని పురస్కరించుకోని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ మాట్లాడుతూ ఇందిరా గాందీ ఆశయాలను సాదిద్దాం అని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ పవన్, కౌన్సిలర్ లు రాగి అశోక్, గోదల సాయిరాం,లక్ష్మీనారా యణ,సమీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దాయర మేకల రవి,దేవుల,మంగ రమేశ్ గౌడ్,ఎండి.సూఫి,అమీర్, సంజీవ్,ప్రభాకర్,అయితారం ప్రవీణ్,మందుగుల గంగాదర్, పురం వెంకటనారాయణ, నాగరాజు,ఉమర్,భూపతి యాదవ్,చంద్రబోస్,ప్రవీణ్,గూడూరి క్రిష్ణ,గూడూరి శంకర్, అశోక్,దశరథం,బట్టి సాయి మోహన్,విశాల్,సంజీవ్, హవేలీ ఘణపురం మండల నాయకులు నోముల శ్రీకాంత్ లతో పాటు తదితరులు పాల్గోన్నారు.

## జక్కన్నపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అదుపుతప్పి ప్రమాదవశాత్తు మృతి





మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 19:



హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై మెదక్ నుండి జక్కన్నపేట గ్రామానికి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో ఫరీద్ పూర్ గ్రామ శివారు ప్రాంతం వద్ద అదుపుతప్పి ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతుల వివరాలు శీల వజ్రమ్మ,పెంటయ్య లకు కుమారుడు,కుమార్తె గలదు. కుమార్తె వివాహం చేసినారు. మృతుడు శీల ప్రభాకర్ వయస్సు 25 సంవత్సరాలు వివాహం కూడా అయింది. ఇతనికి ఇద్దరు భార్యలు గలరు. ఇందులో మొదటి భార్య హింందు. ఈమెకు ఒక కుమార్తె గలదు. రెండవ భార్య సంధ్య గలదు. అలాగే మామిండ్ల సాయవ్వ, మల్లయ్య లకు ఒక కుమారుడు,కుమార్తె గలరు. కుమార్తె వివాహం చేశారు. ఈ మృతి చెందిన ఒకానొక కుమారుడు మామిండ్ల మహేష్ వయస్సు 25 సంవత్సరాలు ఇతనికి వివాహం కాలేదు. వృత్తి ఫోటోగ్రాఫర్,వ్యవసాయ%శీ% చేసుకోగలడు. ఈ మృతి చెందిన ఇద్దరు వ్యక్తులు ఫ్రెండ్షిప్ గా మంచిగానే ఉండేవారు. ఎక్కడ వెళ్లిన ఇద్దరు పోయి తిరిగి వచ్చేవారు. అదృష్టవశాత్తు అదుపుతప్పి ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు మృతిచెందగా వారి తల్లిదండ్రులు జక్కన్నపేట గ్రామ ప్రజలంతా శోఖ సముద్రంలో పడ్డారు. ఇద్దరు మృతుల తల్లిదండ్రులకు ఒకానొక కుమారులు ఉండగా వారికి అన్నం పెట్టే దిక్కు లేకుండా పోయిందని వారు దుఃఖ సముద్రంలో పడ్డారు.

## ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

**జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 19:





మెదక్ జిల్లాలో ప్రజా పాలన కళాయాత్ర సమాచార,జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ప్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేయగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 వరకు జిల్లాలోని మెదక్,నర్సాపూర్, రామాయంపేట,తూప్రాన్ మున్సిపాలిటీలు,21 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి,గృహ జ్యోతి,రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. మెదక్, నర్సాపూర్,రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో,ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు
కళాయాత్ర మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, ప్రజల జీవన విధానాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్యక్రమాన్ని ప్రజలలో తీసుకువెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నామ న్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా ఒక కోటి 62 లక్షల మంది మహిళలు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందగా, 53 కోట్ల 24 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. గృహ జ్యోతి కార్యక్రమం ద్వారా 200యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 01 లక్ష 25 వేల 737 మంది వినియోగ దారులకు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా జిల్లాలో 31 కోట్ల 36 లక్షల సబ్సిడీ అందజేసింది. రైతు రుణమాఫీ, ఎంప్లాయిమెంట్ కార్డు, ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు,అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. 4359 మహిళా స్వయం సహాయక సంఘాలకు సుమారు 354 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని,స్త్రీ నిధి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయల రుణం,మైక్రో ఎంటర్ ప్రైజెస్ లను 51 కోట్ల 20 లక్షలు రూపాయల వ్యయంతో పూర్తి చేయబడి నవి. రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఐదు లక్షల రూపాయలు ఉన్న దానిని 10 లక్షల రూపాయలకు పెంచిందన్నారు. జిల్లాలో 13,393 పేదల చికిత్సలు పొందగలిగారని వివరించారు. ఇందుకుగాను 32 కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. మహిళలకు 500 రూపాయలు వంట గ్యాస్ సబ్సిడీ ద్వారా అందించడం జరిగిందని 01 లక్ష 22 వేల 672 మంది వినియోగదారులకు గాను ,02 లక్షల 53,000 గ్యాస్ సిలిండర్లు అందించి 07 కోట్ల 18 లక్షల సబ్సిడీ అందించడం జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి పాలనయంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాల సమగ్ర కుటుంబ సర్వే 1,లక్ష 50 వేల కుటుంబాలు సర్వే పూర్తయిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కే రామచంద్రరాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్టీసీ డిఎం సంబంధిత తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘాలకు అంతీతంగా ధార్మిక, అధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి పిలుపు**





జహీరాబాద్ నీలగిరి వార్త 19:
సంఘాలకు అతీతంగా ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు బ్రాహ్మణులందరూ కృషి చేయాలని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు సూచించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మించే శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆవరణలో వైదిక, వైదికతర బ్రాహ్మణులకు అనుగ్రహ భాషణం అందించే కార్యక్రమానికి శ్రీ మధన నంద సరస్వతి పీఠదిశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి మాట్లాడుతూ జనవరి 19వ తేది నుండి నాలుగు రోజుల పాటు న్యాల్కల్ మండలం రేజింతల్‌లోని శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో తన ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగే కోటి రుద్ర పారాయణం, లక్ష మోదక హావనం కార్యక్రమం కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోక కల్యాణర్థం జరుపుతున్నట్లు వివరించారు. ఈ నెల 24న సంగారెడ్డి జిల్లా కేంద్రం బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగే అష్టోత్తర శత సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను, మాతృ, పితృ వందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సంఘాలు ఎన్ని ఉన్నా ధార్మిక, అధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరు ఐక్యంగా కృషి చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఒగ్గు శ్రీనివాస్‌కు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**20,000/- రూ. జరిమానా**

**జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 19:
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం రోజు జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యస్. మెదక్ పట్టణం నుండి వచ్చిన ఒక దరఖాస్తు వివరాలను తెలియజేస్తూఒక అమ్మాయి వాళ్ళ అమ్మ చిన్నప్పుడు చనిపోతే మా నాన్న వేరే పెళ్లి చేసుకున్నాడని తను వాళ్ళ అమ్మమ్మతో కలిసి ఉంటున్నానని మా అమ్మమ్మతో పాటు మామయ్య (అమ్మ వాళ్ళ తమ్ముడు) ఒగ్గు శ్రీనివాస్ కూడా అదే ఇంట్లో ఉంటాడు దాదాపు సంవత్సరం నుండి ఒగ్గు శ్రీనివాస్ శారీరకంగా తాకుతూ మా అమ్మమ్మ ఇంట్లోకి నేను సెలవులో వెళ్ళినప్పుడల్లా అమ్మమ్మ ఇంట్లో లేని సమయంలో మా మామయ్య నన్ను బెదిరించి తనను అసభ్యంగా తాకుతూ ఇబ్బంది పెట్టేవాడు భయపడి అరవబోతే రేప్ చేసి చంపేస్తా అని బెదిరించాడు. అప్పుడప్పుడు కొన్ని అశ్లీల వీడియోలు చూపించి నాకు కళ్ళు తాగించి బలవంతంగా తనతో పడుకో పెట్టుకునేవాడు పడుకున్నక ఏమి చేసేవాడు కూడా నాకు తెలియలేదు. మా అమ్మమ్మకి కానీ వేరే వాళ్లకు కానీ చెప్తే చంపేస్తా అని బెదిరించేవాడు నేను స్కూల్ నుండి సెలవుల్లో ఇంటికి వెళ్లడానికి కూడా భయపడేదాన్నిమా అమ్మమ్మ వాళ్ళు వచ్చి ఏమైందని అడిగితే భయపడుతూ ఇట్టి విషయాన్ని చెప్పాను. కావున మా మామయ్య ఒగ్గు శ్రీనివాస్ పై చట్టరిత్యా చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి మెదక్ పట్టణ పోలీసు వారు కేసు నమోదు చేసి సాక్షాదారాలను కోర్టుకి నివేదించడమైనదని అన్నారు. పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి.పి లక్ష్మీ శారద ఈ రోజు ఇట్టి కేసులో నిం దితుడైన నేరస్థుడు ఒగ్గు శ్రీనివాస్‌కు 7 సంవ త్సరాల కఠిన కారాగార శిక్ష రూ. 20,000/- జరిమానా విదించినారని అన్నారు. నిందితుని వివరాలు ఒగ్గు శ్రీనివాస్ తండ్రి గంగారాం వయస్సు 40 సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి కూలి పని నివాసం మెదక్ పట్టణం పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్ కుమార్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్పెషల్ ట్రైల్ పోక్సో కోర్టు మెదక్,కేసు విచారణ అధికారులు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ దిలీప్ కుమార్ సి.ఐ.మెదక్ టౌన్ ప్రస్తుత ఆఫీసర్ నాగరాజు సి.ఐ. మెదక్ టౌన్ కోర్ట్ లైజనింగ్ కానిస్టేబుళ్లు. 1).బి. విట్టల్ ఎస్.ఐ.కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్,2) జి.హనుమంతు కోర్ట్ కానిస్టేబుల్. 3).పి.రవీందర్ గౌడ్ కానిస్టేబుల్. కేసు యొక్క పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఈ సంధర్భంగా జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యస్. అభినందించారు.

## వైద్య కళాశాలను, పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**వైద్య కళాశాలలో ల్యాబ్, హాస్టల్స్ లోఎలక్ట్రికల్, వర్క్స్,విండోస్,ఏర్పాటు పనులు పూర్తి చేయాలి**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 19:
వైద్య కళాశాలలో పారా మెడికల్ డిప్లమో ఇన్ ల్యాబ్ టెక్నీషియన్,డిప్లమో ఇన్ అనస్తీసియా టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను కౌన్సిలింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి వైద్య కళాశాల, పారా మెడికల్ సిబ్బంది నియామకం,నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు భవనము సమకూర్చు టపై సంబంధిత వైద్య కళాశాలను, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముందుగా వైద్య కళాశాలలో ల్యాబ్స్‌ను పరిశీలించి ఎలక్ట్రికల్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని,హాస్టల్స్ లో మరుగుదొడ్లు ఇంకా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ తాగునీరు వైద్య కళాశాలకు వచ్చేలా చూడాలని సూపరిండెంట్ అభ్యర్థన మేరకు మిషన్ భగీరథ అధికారులతో సంప్రదించి సమస్త పరిష్కరించే విధంగా చూస్తామని చెప్పారు. నర్సింగ్ కాలేజ్ ఏర్పాటుకు భవనాన్ని సమకూర్చుటలో భాగంగా బిల్డింగ్ ఓనర్ తో సంప్రదించి చర్యలు చేపడతామన్నారు. నర్సింగ్ స్టూడెంట్స్ జాయిన్ అవుతున్నారని డిసెంబర్ నాటికి క్లాసులు ప్రారంభించాల్సి ఉందని అన్నారు. వైద్య కళాశాలలో పారా మెడికల్ సిబ్బంది గతంలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్నారని ఈనెల 25 లోపు కౌన్సిలింగ్ నిర్వహించి రిక్రూట్మెంట్ చేయాలని సంబంధిత సూపరిండెంట్ ను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమలాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు

జహీరాబాద్ నీలగిరి వార్త 19:



భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి సం దర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఐబీ వద్ద జరిగిన కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జమిలాల్లోద్దిన్, మాజీ వైస్ యం.పి.పి.వి. రాములు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి, అక్షయ్ జాడే, రాములు, బర్కత్ భాయి, ఎండీ.నిజాం, కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఇందిరా గాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవలను స్మరించుకొన్నారు. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు.

## ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ అవార్డు దక్కించుకొన్న డిడిఎస్ మహిళ రైతు చంద్రమ్మ.





జహీరాబాద్ నీలగిరి వార్త 19:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజయోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయంలో విశేష సేవలు అందించినట్టువంటి నలుగురికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ పురస్కారాలు అందించడం జరిగింది. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని డెక్కన్ డెవలప్ మెంట్ సొసైటీ మహిళా సంఘానికి చెందిన మహిళా రైతు చిరుధాన్య పంటల్కెనటువంటి కొర్ర, సజ్జ, సామ, జొన్న మొదల్కెన పంటలను పండించిన బిడకన్నె గ్రామ మహిళా రైతు జడల చంద్రమ్మ కు ఇందిరా గాంధీ వ్యవసాయ ప్రతిభ అవార్డు దక్కింది. ఈ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ యం. కోదండ రెడ్డి మరియు ప్రజా ప్రతినిదులందరు కలిసి జడల చంద్రమ్మ కు అవార్డు ప్రధానం చేసి సత్కరించడం జరిగింది. ఈ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమంలో మెట్లకుంట గ్రామానికి చెందిన సూర్యకళ, అర్జున్‌నాయక్ తాండకు చెందిన చాందిబాయి, డిడియస్ సిబ్బంది జనరల్ నర్సమ్మ మరియు టి. మంజుల పాల్గొన్నారు.

## ఘనంగా భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

జహీరాబాద్ నీలగిరి వార్త 19:



జహీరాబాద్ పట్టణంలో భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ ఉత్సవాలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారిపై ప్రక్కన గల ఇందిరా గాంధీ విగ్రహానికి మంగళవారం ఉదయం 11 గంటలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు.

# మాజీ వార్డ్ కౌన్సిలర్ మహమ్మద్ యూసుఫ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని సంజయ్ కాలనీలోని మాజీ వార్డు కౌన్సిలర్ మమ్మద్ యూసుఫ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిందని ప్రస్తుతం ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం ఆయన గృహానికి వెళ్లి పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యూసుఫ్ త్వరలో కోలుకొని ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫజల్, మహమ్మద్ జాఫర్, అసియా బేగం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, ఏడుపుల గోవిందు యాదవ్, కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, నేరేడుగోమ్ము మాజీ ఎంపీపీ వాంకునావత్ బిక్కు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పరామర్శ..

### కిష్టిపాటి కామేశ్వరమ్మ మరణం బాధాకరం

### గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శ





నీలగిరి వార్త పాలకుడు

పాలకీడు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటిఅంజిరెడ్డి. మాతృమూర్తి కిస్టిపాటీ కామేశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్థులు కాగా ... తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాలకీడు మండలం గుడుగుంట్ల పాలెంవారి ఇంటికి వెళ్లి కామేశ్వరమ్మ చిత్రపటానికి అంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వీరితోపాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అంజిరెడ్డి కుటుంబీకులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ...జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ షోయబ్,నియోజకవర్గ నాయకులు, కొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకటరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, అరిబండి సురేష్ బాబు , దొండపాటి అప్పిరెడ్డి , జయబాబు, పచ్చిపాల ఉపేందర్, బెల్లంకొండ అమర్, చెన్నబోయినా సైదులు యాదవ్, రాపోలు నవీన్, పసుపులేటి సైదులు, తాటికొండ వెంకట రెడ్డి, మాషెట్టి శ్రీహరి, రామ్ సైదులు, పల్లెపంగు నాగరాజు, రామారావు, గౌస్, బేత శివారెడ్డి, మహబూబ్ అలీ, నాగుల్ మీరా, వట్టే ఎల్లయ్య , పెరుమాల్ల సతీష్ , మమత, భిక్షం, లక్ష్మినారాయణ, వెంకట రెడ్డి, వెంకట్ నాయుడు, జాన్ రెడ్డి, లక్మరెడ్డి, మరియ పాలకీడు, నేరేడుచర్ల మండలాల నాయకులు పలువురు పాల్గొన్నారు.

# భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళి

### మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మాజీ జెడ్పిటిసి మాలో మోతిలాల్ బుజ్జి

నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 107 వ జయంతి సందర్భంగా మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని వారి విగ్రహానికి పూలతో ఘనంగా నివాళులర్పించినారు. ఇట్టి జయంతి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు , మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్ లు మాట్లాడుతూ భారతీయ మహిళా శక్తి ధైర్య సాహసాలకు ప్రతీక దొరతనం జమీందారీ వ్యవస్థను అంతం చేసిన దీశాలి, హరిత విప్లవంతో పంటల ఉత్పత్తిని పెంచిన అన్నపూర్ణ "గరిబి హటావో" తో పేదరికాన్ని అసమానతలని తొలగించిన మహానేత, ఆలీన విధానమే కాదు అణుబాంబు పరీక్షను చేపట్టిన ఉక్కు మహిళ భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ కి ఘనంగా నివాళులర్పిస్తున్నామని , వారి ఆశయాలను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిమా నాయక్, మార్కెట్ డైరెక్టర్ బాండవత్ శ్రీను ,జిల్లా నాయకులు సైదానాయక్, యూత్ నాయకులు భాస్కర్ రెడ్డి, శేషు, శ్రీకాంత్, నాగయ్య, సుబ్బు గౌడ్, కిషన్ నాయక్, పెరుమాళ్ళ రమేష్,వినోద్,కృష్ణ, అంజి గౌడ్ మరియు పాలకీడు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

### శీతాకాలం పేదలకు దుప్పట్లు వరం
### పేదల కుటుంబాలలో ఆనందాలు వెల్లి విరియాలని సేవా కార్యక్రమాలు
### పేదలకు బాసటగా దేవరకొండ లయన్స్ క్లబ్
### అనాధలు వీధివిక్రయదారులకు వృద్ధులకు మహిళలకు దుప్పట్లు పంపిణీ
### లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ





దేవరకొండ నీలగిరి వార్త

శీతాకాలం సమీపిస్తుండడంతో చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న అనాధలకువీధివిక్రయదారులకు వృద్ధులు మహిళలకు లయన్స్ సభ్యుడు శివకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ శీతాకాలంలో చలి నుండి కాపాడడం కోసం దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. పేదవారి ఆకలి తీర్చడంతో పాటు వారికి ఆసరాగా నిలవడం లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు లయన్స్ సభ్యుల జన్మదినాలు వివాహ వార్షికోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివకృష్ణ జన్మదినాన్ని పురస్క రించుకొని ఆయనకు పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి వేలాదిమందికి మందులను అందజేసి కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ సేవ కోసం ఎదురు చూస్తున్నారని వాటిని ఏడాది కాలంలో పూర్తిచేసి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం కోసం తమ సారథ్యంలో ముందుకు వెళ్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, పగిడిమర్రి శ్రీనివాసులు, వనం శ్రీనివాసులు, దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్ , లకుమారపు మల్లయ్య, దినేష్,ఏలే కుమార్ లు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఇంటికి హై క్లాస్ లుక్





### పేటలో డివైన్ ఇంటిరీయల్ ఎక్స్ టిరియర్ సొల్యుషన్స్ ను ప్రారంభించిన డీఎస్పీ రవి

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో రాణించాలనుకోవడం అభినందనీయమని డీఎస్పీ రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ షాపింగ్ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డివైన్ ఇంటీరీయల్ ఎక్స్ టిరియర్ సొల్యూషన్‌లను ప్రారంభించి మాట్లాడారు. నమ్మకంతో వ్యాపారం నిర్వహించి నాణ్యమైన పనితో వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. నిర్వాహకులు మహ్మద్ ఇమ్రాన్, లక్ష్మికాంత్, తరుణ్ మాట్లాడుతూ నూతన ఇండ్లకు కలర్ తో పని లేకుండా తక్కువ ఖర్చుతో మా ఇంటీరియర్స్ ద్వారా హై క్లాస్ లుక్ ఇస్తామన్నారు. సీలింగ్, టివి యూనిట్లను ఏర్పాటు చేస్తామన్నారు. తుప్పు పట్టకుండా తక్కువ ధరలో వచ్చే డివైన్ ఇంటీరియర్ ఎక్స్ టిరియర్ సోల్యూషన్స్ సేవలను పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల్, రాహుల్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయండి

### -పల్లా నర్సింహా రెడ్డి సిపిఐ






దేవరకొండ నీలగిరి వార్త

కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వసంత వేడుకలను విజయవంతం చేయాలని కోరుతూ దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ మంగళవారం పట్టణ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి ఈ సంవత్సరం 2025 డిసెంబర్ 26 నాటికి 100వ సంవత్సరంలోకొ అదుగు పెడుతుంది. దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందింది. స్వాతంత్ర్యం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీర చరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ. దేశ స్వాతంత్ర్యం కొరకు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత, పీడిత జనావళి కొరకు వేలాదిమంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అని తెలిపారు నలగొండలో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వలమల్ల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, సహాయ కార్యదర్శులు పగిల్లా బుచ్చయ్య, తోటపల్లి నగేష్, శాఖ కార్యదర్శులు,సభ్యులు ఎండి మైనొద్దీన్, నీలా వెంకటయ్య, ఏషామోని మల్లేష్, అలామోని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

భారతదేశం గర్వించదగిన భారత ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని తన నివాసంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి సేవలు కొనియాడారు .ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆమె 1966 జనవరి 24న మొదటిసారిగా ప్రధానమంత్రి బాధ్యతలను స్వీకరించి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించింది. నేటివరకు కూడా మరో మహిళ ఆ స్థానాన్ని చేపట్టలేదు అన్నారు. ఇందిర ప్రధానమంత్రి అయ్యే నాటికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు ఏమంత సజావుగా లేవు. అంతర్గత కుమ్ములాటలు అప్పుడే ప్రారంభమయ్యాయి. పార్టీలో మొరార్జీ దేశాయ్ లాంటి వారు అసమ్మతివాదులుగా తమ గళాన్ని వినిపించారు. ప్రధాన మంత్రి పదవికి జరిగిన పోటీలో ఇందిరా గాంధీ మొరార్జీ దేశాయ్ ను అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి కామరాజ్ మద్దతుతో సిండికేట్ సహాయంతో 355–169 ఓట్లతో ఓడించి దేశ 3వ ప్రధాన మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టింది. మొరార్జీ దేశాయ్ ఇందిరను మూగ బొమ్మ (గూంగీ గుడియా) గా అభివర్ణించాడు. అయితే అది సరైనది కాదని ఇందిర ముమ్ముందు తన చర్యల ద్వారా నిరూపించుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజి సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు యూనూస్,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, తిప్పర్తి రుక్మా రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శీరందాస్ కృష్ణయ్య, మాజి ఎంపీపీలు జాని యాదవ్,బిక్కు నాయక్, గోవింద్ యాదవ్, పార్వతి చందు నాయక్,శుక్కు నాయక్, మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి జడ్పీటీసీలు బుజ్జి లచ్చీరామ్ నాయక్,యుగంధర్ ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరి కృష్ణ, కౌన్సిలర్ భూదేవి సైదులు,మాజి సర్పంచులు పాప నాయక్,రమేష్ నాయక్, రంగయ్య గౌడ్,గడ్డం వెంకటయ్య,మాజి ఎంపీటీసీ ముత్యాల చంద్ర శేఖర్, మహాలక్ష్మయ్య, సురేందర్,కొండల్,అశోక్ గౌడ్,యువ నాయకులు సాయి రాథోడ్, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, తహసీల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజకవర్గం ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న వారి కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను వారిని అందించడం జరుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా మంగళవారం మార్కెట్ యార్డ్ లో 200 మందికి లబ్ధిదారులకు 28,80,000 విలువగల చెక్కులను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు ఏ ఒక్కరు ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేక ఇబ్బందుల పాలు కావద్దని ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తహసీల్దార్ సంతోష్ కిరణ్ దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, నాయని మాధవరెడ్డి ,సంజీవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, తిప్పర్తి రుక్మ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రామ్ సింగ్ ,నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆకాశ దీపోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ మాట్లాడుతూ కార్తీక దీపం చూసిన వారికి వెలిగించిన వారికి పుణ్యప్రాప్తి జరుగునని ఆయన తెలిపారు . అన్ని పాపాలకు కార్తీక మాసంలో చేసే పూజలు పాప పరహారానికి శ్రీకారం చుట్టాయని తెలిపారు. కార్తీక మాసం శుక్రవారం దేవాలయంలో దీపారాధన అత్యంత వైభవంగా భక్తుల నిర్వహించామని తెలిపారు. ప్రతినిత్యం ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు .ఆకాశ దీపోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనం జగదీశ్వర్ సుజాత, ముసిని అంజన్, మాకం చంద్రమౌళి, పున్న వెంకటేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

# 200ల పడకల ఆసుపత్రి స్థలం కోసం పరిశీలన

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండపట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 100 పడకల ఆసుపత్రి నుంచి 200 పడకల ఆసుపత్రిగా చేయబోతున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ స్థలాన్ని అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ ఆసుపత్రి వెనకాల ఎమ్మెల్యే బాలు నాయక్ పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్,బిక్కు నాయక్, మాజి జడ్పీటీసీ హరి నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,మండల రాజస్వ అధికారి రమణా రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రామారెడ్డి–ఇసన్నపల్లి గ్రామంలో కొలువైన కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నారు. 20న ఉదయం సంతతధారాభిషేకంతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. 21న మధ్యాహ్నం బద్ది పోచమ్మకు బోనాలు, 22న సాయంత్రం 6 గంటలకు లక్ష దీపార్చన నిర్వహించనున్నారు. 23న మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి డోలారోహణం, అన్నదానం, సాయంత్రం 5 గంటలకు ఎడ్ల బండ్ల ఊరేగింపు, రాత్రి రథోత్సవం జరగనున్నాయి. 24న అగ్నిగుండాలతో వేడుకలు ముగుస్తాయి. ప్రతి సంవత్సరం స్వామివారి జన్మదిన వేడుకలకు భక్తులు వేలాదిగా తరలివస్తారు.

# రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏఎస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దేవాదాయ శాఖ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇ.శ్రీధర్ ఐఏఎస్ రాజన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు కమిషనర్ గారికి వేద ఉచ్చారణ తో స్వస్తి పలికి ఆహ్వానించారు ఆలయ ఈఓ వినోద్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వీరి వెంట డీసి ఎం.రామకృష్ణ రావు ఈ ఈ రాజేష్ అన్నారు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ఐఏఎస్ రాజన్న ఆలయ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులకుసూచన చేశారు.

# 25న చలో హైదరాబాద్

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీల సమరభేరి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం 19 నవంబర్ :2024 నాడు కామారెడ్డి బీసీ భవన్ దేవునిపల్లి నందు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ ఏర్పాటుచేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రవర్కింగ్ అధ్యక్షులు నీలా వెంకటేశం నాయకత్వంలో విలేకరుల సమాజంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్.కృష్ణ అన్న ఆధ్వర్యంలో 25 నవంబర్ 2024 నాడు హైదరాబాద్, రవీంద్రభారతిలో బీసీ ల సమరభేరి సభ కరపత్రాలను ఆవిష్కరించి బిసి నాయకులు తరలి రావాలని ఈ సందర్భంగా కోరినారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బీసీ రక్షక దళ చైర్మన్ ఉదయ్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత, మంజుల బొమ్మెర రాజయ్య, రాజీవ్ ఇర్ఫాన్, సంగయ్య, గుణధీర్, రాజు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి - ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



నీలగిరివార్త కారేపల్లి మండలం సుమంత్

కారేపల్లి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాల నందు భారతదేశ తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ మరియు స్వతంత్ర సమరయోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోలీసులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మణికర్ణిక ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటం చేసి తన ప్రాణాలను త్యాగం చేశారు అదేవిధంగా ఇందిరాగాంధీ పేదవారి కోసం ముఖ్యంగా గిరిజనుల కోసం గరిబి హఠావో అనే వినాదంలో పేదరిక నిర్మాలన కై పాటుపడ్డారన్నారు వారి త్యాగపలాను గుర్తించి వారి ఆశయ సాధనకే ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి డి బిక్షం డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు బి వెంకటేష్ ఎం రాంబాబు డి వీరన్న సిహెచ్ వెంకటేశ్వర్లు జీ వీరన్న ఎం శివ డి తార పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



రైతులు పండించిన వరి ధాన్యం ను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం దోమకొండ మండలం అంచనూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, సబ్ సెంటర్, సమగ్ర కుటుంబ సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం ను ప్రతీ రైతు నుండి కొనుగోలు చేయాలనీ, ధాన్యం తేమ శాతం పరిశీలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం ను తూకం వేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీ వెంటనే చేయాలని, రైతులకు రెండు.మూడు రోజుల్లో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం సబ్ సెంటర్ ను పరిశీలించి రోగులకు అందిస్తున్న ఇన్ పేషెంట్ రిజిస్టర్ లను నిర్వహించాలని తెలిపారు. నాణ్యమైన చికిత్సలు అందించాలని వైద్యులకు తెలిపారు. అనంతరం సమగ్ర ఇంటింటి సర్వే తీరును పరిశీలించి ప్రతీ యొక్క కుటుంబంలోని వ్యక్తుల వివరాలను సేకరించి పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్, సంజయ్ రావు, మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు వేములవాడకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు.**

**1100 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు**

**అధికారులకు, సిబ్బందికి బందోబస్తు సందర్భంగా పూర్తి వివరాలతో దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్..**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బుధవారం రోజున జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా 1100 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడ%శీ% జరిగిందని ఎస్పీ తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో బందోబస్తుకి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి బందోబస్తులో భాగంగా చేపట్టవలసిన విధులపై దిశానిర్దేశం చేసిన ఎస్పీ.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా బందోబస్తులో వివిధ జిల్లాల నుండి దాదాపు 1100 మంది అధికారులు సిబ్బంది పాల్గొనన్నారని బందోబస్తును సెక్టార్ల గా విభజించి అడిషనల్ ఎస్పీ డిఎస్పీ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులను బాధ్యులు గా నియమించడం జరిగిందన్నారు బందోబస్త్ కి వచ్చిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను పూర్తి అప్రమత్తతో ఐడి కార్డులను తప్పనిసరిగా ధరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు హెలికాప్టర్ వద్ద విధులు నిర్వహించేవారు అలర్ట్ గా ఉండాలని హెలికాప్టర్ వద్దకు ఎవరిని రానివ్వకూడదని సూచించారు ప్రతి అధికారి బందోబస్తు కేటాయించిన ప్రాంతంపై పూర్తి అవగాహన మరియు చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి జిల్లా పోలీస్ అధికారులు వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహణ

## తెలంగాణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 సందర్భంగా మంగళవారం రోజున స్థానిక కళాభారతి లో రాష్ట్ర స్థాయి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారు అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలపై కళాకారులు ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాల పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాదని తెలిపారు. మహిళాశక్తి కార్యక్రమం క్రింద మైక్రో ఎంటర్ ప్రైసెస్, పాడి పరిశ్రమ, క్యాంటీన్ లో నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలో 423 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల సంక్షేమం కోసం పండించిన వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నదని , సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500/- బోనస్ ఇవ్వడం జరుగుచిన్నదని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా అంతడుపుల నాగరాజు బృందం చే కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూ.లకే వంటగ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణ మాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్నదని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నాదని తెలిపారు. అనంతరం అంతడుపుల నాగరాజు కళా బృందాలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ పోరాట యోధులు, పోతారాజులు, బతుకమ్మ వంటి వాటిపై నృత్య ప్రదర్శనలు, ప్రజా ప్రభుత్వం పిలిచింది, ప్రజా పాలన వచ్చింది అనే అంశాలపై నాటికలను సుమారు 75 మంది కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళలు, పాఠశాల విద్యార్థినులు , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్య స్కూల్ విద్యార్థిని ప్రజ్వల ప్రతిభ



భద్రాచలం నీలగిరి వార్త

రామ భక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో మధిరలో జరిగిన 27వ జాతీయస్థాయి మధిర బాలోత్సవంలో ఈనెల 15న జరిగిన కూచుపూడి నృత్య బృంద విభాగంలో కుమారి కాసు ప్రజ్వల ప్రతిభ చూపి ప్రత్యేక జ్యూరీ బహుమతిని గెలుచుకున్నారు. ప్రజ్వల గతం లో కూడా సుప్రీం కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ %చీ ఎ% రమణ మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులు చేతులు మీదుగా కూడా అవార్డులు అందుకున్నారు అదే విధంగా ఎన్నో ప్రతిష్టపాక సంస్థలు నుండి నంది అవార్డులు" పొందారు .మధిరలో జరిగిన జాతీయ బాలోత్సవ్ కార్యక్రమంనకు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ తరపున ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి భాయ్ హాజరై చిన్నారుల స్వాగత గీతంతో రామభక్త సీతాయ్య కళా పరిషత్ నిర్వహించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారం భించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండి కళా పరిషత్ నిర్వాహకులు పెద్దలు పుతుంభక శ్రీ కృష్ణప్రసాద్, మధిర సాంస్కృతిక రథసారధి "మధిర బాబ్ల "మిగతా మిత్ర బృందంసేవలుఅభినం దనీయం అని ఆమె అన్నారు. అదే విధంగా చిన్న పిల్లలను ప్రోత్సహిస్తూ వారిలో దాగిఉన్న సృజనాత్మకత వెలికి తీయటం, సాం సృతిక కళలు ద్వారా ప్రదర్శన చేయంచటం ప్రతి మనిషికి మానసిక ఆరోగ్యం పెంపొందుతున్నదిఅని డా.కళావతి భాయ్ అన్నారు. అనంతరం వివిధ కళలు ప్రదర్శన చేసిన పిల్లలకు ప్రశంస పత్రాలు అంద జేసినారు. పలువురు కళాకారులు పెద్దలు పాల్గొన్నారు.



# వేములవాడకు చేరుకున్న మాల మహానాడు పాదయాత్ర

## బీజేపీ దళిత నేత సంటి మహేష్ స్వాగతం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఎస్సీ వర్గీరణకు వ్యతిరేకంగా భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు 38 రోజులు వెయ్యి కిలోమీటర్లు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు కలుపుతూ చేసే మాల మహానాడు పాదయాత్ర మంగళవారం వేములవాడకు చేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు బీజేపీ దళిత మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేములవాడ నుండి రగుడు వరకు పాదయాత్రలో సంటి మహేష్ పాల్గొన్నారు. అనంతరం సంటి మహేష్ మాట్లాడుతూ దళితులందరూ ఐక్యమై ఎస్సీ వర్గీరణకు వ్యతిరేకంగా పోరాడాలని బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ అన్నారు ఎస్సీ వర్గీకరణ జరిగినట్లయితే మాలలకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు ఎస్సీ వర్గీకరణ మాల ఉప కులాలను విచ్ఛిన్నం చేసే ధోరణి స్పష్టంగా కనిపిస్తుందన్నారు ఎస్సీ వర్గీరణకు వ్యతిరేకంగా మాలలు ఏకమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు అలాగే సంటి మహేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ మూలే





భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామల్ల ఐలన్న అన్నారు. కామారెడ్డిలో జిల్లా భవన నిర్మాణ రంగాల కార్మికుల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. కార్మికులందరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని బలోపేతం చేసి ప్రతీ కార్మికుడికి రక్షణ కల్పిస్తామని చెప్పారు. తెలంగాణ భవన నిర్మాణ రంగాల వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ప్రతిపాదన ను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బోర్డ్ అడ్వైజర్ కమిటీని నియమించి నిధులు దుర్వినియోగం కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరారు. కార్మికులకు జీవిత కాలం లేబర్ కార్డును కొనసాగించాలని కోరారు. పనిముట్ల కొనుగోలుకు ప్రతి కార్మికులకు లక్ష రూపాయల రుణం ఇవ్వాలని చెప్పారు. 50 ఏళ్లు నిండిన ప్రతి కార్మికునికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్కే అలీ, రాష్ట్ర కార్యదర్శి సంపత్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చల్లా శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు పయ్యావుల శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నీలం రామచంద్రం, కోశాధికారి ధ్యానబోయిన శ్యామ్ పచార కార్యదర్శి అబ్దుల్ రజాక్ జిల్లా ప్రతినిధులు మరియు కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం పై కేసు నమోదు:

ముహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన ధర్మారెడ్డి గారి వెంకటరెడ్డి గత కొన్ని రోజుల నుండి డీసీఎం నడుపుకుంటూ కామారెడ్డి లో ఉంటున్నాడు అయితే అతని పొలంలో పండిన వడ్లను తూకం వేయడానికై ఈనెల తేది 16 నాడు కామారెడ్డి నుండి తన బైక్ పై మమ్మద్ నగర్ వెళుతుండగా మార్గ మధ్యలో హాజీపూర్ గ్రామం దాటిన తర్వాత ఎదురుగా ఒక వ్యక్తి తన బైకును అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి వెంకట్ రెడ్డి కి ఢీకొట్టడంతో వెంకటరెడ్డి గాయాలపాలై ఆసుపత్రి లో చికిత్స పొంది ఆ తర్వాత వచ్చి ఫిర్యాదు చేయగా ఇట్టి విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు.

# మిడ్ మానేరు నిర్వాసితులకు న్యాయం చేయాలి

## బిఆర్ఎస్ యూత్ నాయకులు చెరుకు వంశీ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని మిడ్ మానేరు నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది అని బిఆర్ఎస్ యూత్ నాయకులు తెలిపారు ఇప్పటికే 5 వేల ఇల్లు నిర్మాణమైనప్పటికీ వారికి ఎలాంటి సాయం అందక మిగతా వారికి ఐదు లక్షల చొప్పున ఇస్తామని ప్రకటి ప్రకటించినప్పటికీ ఇంతకు ముందు కట్టిన వాళ్లకు అన్యాయం జరిగినట్లు వారు మాట్లాడుతూ ఇది కరెక్ట్ కాదు గవర్నమెంట్ నిర్ణయం ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు ప్రతి ఒక్క కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు మాత్రం ఇండ్లు నిర్మించే వారికే ఇస్తామని ప్రకటించడం సబావు కాదని టిఆర్ఎస్ నాయకులు మరియు ముంపు గ్రామ ప్రజలు తెలిపారు దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసి వీటి మానేరు ప్రజలందరికీ న్యాయం చేకూర్చాలని లేనిచో ముఖ్యమంత్రి పర్యటనకు అడ్డుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ముంపు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిర జయంతి వేడుకలు

### నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 19:**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో గురువారం భారతదేశపు మొట్టమొదటి,ఏకైక మహిళా ప్రధానమంత్రి ,భారతరత్న, ఉక్కు మహిళ దివాకర్ నేత ఇందిరాగాంధీ 107 వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ , నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తో పాటు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు నగరంలోని పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కి ఆమె చేసిన సేవలను కొనియాడారు. గరిబి హటావో నినాదం తో పేదరిక నిర్మూలనకు ఎంతో పాటు పడ్డారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు ఇందిరా గాంధీ గారి నీతి, నిజాయితీ,నిబద్ధతను గుర్తు చేసుకుంటూ పని చేయాలని, వారి బాటలో పయనించడమే మనం వారికి ఇచ్చే ఘన నివాళు లు అని, కాంగ్రెస్ కార్యకర్తలు అందరు వారు చూపిన బాటలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు పుచ్చకాయల వీరభద్రం యాదవ్ , జిల్లా మహిళా, సేవాదళ్, కిసాన్,అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య ,సయ్యద్ గౌస్, మోక్కా శేఖర్ గౌడ్ , బొడ్డు బొందయ్య , కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్ , రాపర్తి శరత్,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, పాషాగ,గజ్జి సూర్యనారాయణ గారు, నగర మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , షేక్ అబ్బాస్,నగర కాంగ్రెస్ నాయకులు , నూకారపు వేంకటేశ్వరరావు, వాసీమ్ భాయ్,సయ్యద్ మహ మూద్, రజి భాయ్, వాసిం , బోజెడ్ల సత్యనారాయణ , చల్లా ప్రతిభారెడ్డి, రంజాన్, జాని, బెజ్జం గంగాధర్ , ఇబ్రహీం,బడేమియా , రమణ , గాదర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు విద్యలో రాణించాలి

### వ్యాసరచన వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు

### లయన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ



**ఖమ్మం నీలగిరి వార్త, నవంబర్ 19:**
మాజీ రాష్ట్రపతి దివంగత మౌలానా అబ్దుల్ కలాం( అక్టోబర్ 15), మాజీ ప్రధానమంత్రి దివంగత నేత పండిట్ జవహర్లాల్ నెహ్రూ( నవంబర్ 14), మాజీ ప్రధానమంత్రి దివంగత నేత ఇందిరా గాంధీ( నవంబర్ 19), జన్మదినాలు సందర్భంగా, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీలకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన వారికి గురువారం స్థానిక కమాన్ బజార్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, మాజీ రాష్ట్రపతి దివంగత నేత మౌలానా అబ్దుల్ కలాంల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్ డాక్టర్ డి పి సి రావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వర రావు దుర్గా నాగేశ్వరరావు, వి వెంకయ్య, డాక్టర్ ఖలీల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ లక్ష్మి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సి ఐ టీ యూ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా



**భద్రాచలం నీలగిరి వార్త:**
సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ఆర్టీసీ డిపో గేటు ముందు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో ఎం వి వి.ఎస్ నారాయణ పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీలో కార్మిక సంఘాలు అనుమతించాలని గుర్తింపు సంఘ ఎన్నికలు, సిసిఎస్ ఎన్నికలు జరపాలని పెంచిన పని భారం తగ్గించాలని అన్ని కేటగిరలో ఖాళీలను భర్తీ చేయాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి, నకిరేకంటి నాగరాజు, బిపిఎల్ అజయ్, టి మత్తయ్య, మురళీకృష్ణ మరియు అన్ని రంగాల నుండి సిఐటియు నాయకులు పాల్గొన్నారు. అనంతరం పై సమస్యలన్నిటిని పరిష్కరించాలని డిపో మేనేజర్ వినతి పత్రం అందజేశారు.

# పిఏసిఎస్ కేంద్రాలను, మరియు ఎకనామిక్ సర్వేను పరిశీలించిన జిల్లాడిప్యూటీ సీఈవో మండల ప్రత్యేక అధికారి శిరీష

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 19**



మునగాల మండల ప్రత్యేక అధికారి శ్రీమతి శిరీష, కృష్ణానగర్,మునగాల,బరాకత గూడెం, గ్రామాలలో సోషియో ఎకనామిక్ సర్వేను పరిశీలించారు,పి పి సి, పిఏసిఎస్,బరకత్ గూడెం సెంటర్ ను కూడా పరిశీలించి కొనుగోలు ఎప్పటికప్పుడు జరపాలని వెంటనే మిల్ కు పంపాలని నిర్వాహకులు బసవయ్య ని ఆదేశించారు, మరియు మునగాల గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయో గించుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు పరిశు భ్రంగా ఉండటం ద్వారానే అందరం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, శ్వేత, శేఖర్, పీల్డ్ అసిస్టెంట్లు సులోచన, కృష్ణవేణి, ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి హౌసింగ్ సొసైటీ సభ్యత్వ కార్యక్రమం

### సీనియార్టీ ప్రాధాన్యతగా సభ్యత్వం

### స్పష్టం చేసిన సొసైటీ కమిటీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 19:**
స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఖమ్మం నందు నేటి నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టబోతున్నాం. అని సీనియారిటీ ప్రాధాన్యతగా సభ్యత నమోదు ఉంటుందని జర్నలిస్టు సోదరులు గమనించగలరు.సభ్యత్వ నమోదు కార్యక్రమం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో కొనసాగుతుం దని సొసైటీ కమిటీ అధ్యక్షులు కనకం సైదులు, కార్యదర్శి బలం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు అత్యంత సీనియర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అని సొసైటీ కి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు ఫోన్ కాల్స్ చేయబడునని పేర్కొన్నారు ఎవరికైతే సొసైటీ నుంచి ఫోన్ కాల్ వచ్చిందో సదరు సభ్యుడు తన దగ్గర ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్లతో సొసైటీ స్క్రూటిని కమిటీ ముందు హాజరు కావలెను. మొదటి దశలో ఐదేళ్ల పైబడిన వారందరికీ సభ్యత్వం ఇవ్వాలని సొసైటీ తీర్మానించినది. అన్ని రకాల అర్హతలు సాధించిన సభ్యుడికి మెంబర్షిప్ కమిటీ ధ్రువీకరణ తర్వాత సభ్యుడిగా చేర్చు కోబడతారు. జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ ఆమోదం తర్వాత సొసైటీలో సభ్యులుగా పరిగణించబడతారు. సొసైటీ ప్రక్రియ అటు ప్రభుత్వం వారి గుర్తింపు ప్రక్రియ పూర్తి



అయ్యేవరకు జర్నలిస్టు సోదరులు సొసైటీకి సహకరించవలసిందిగా కోరారు ఈ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదు అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రాధాన్యత క్రమంలో సభ్యత్వం ఇవ్వబడుతుంది. ఉద్దేశపూర్వకంగా తప్పుడు, ధృవీకరణ ,తప్పుడు అక్రిడేటేషన్ కార్డులు పత్రాలు ఇచ్చిన వారి పై పోలీసుల కు ఫిర్యాదు చేయబడునని పేర్కొన్నారు సభ్యులు సమర్పించిన డిక్లరేషన్ పత్రంలో ,మరియు అఫిడవిట్లో ఇచ్చిన సమాచారం అవాస్తవం అయితే చట్టరీత్యా మీరే బాధ్యులవుతారని హెచ్చరించారు.

# భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో కదిలిన అధికారులు

**వనం వారి కృష్ణాపురం గ్రామంలో ముందుగా హాస్పిటల్ సబ్ సెంటర్ మరియు వెటర్నరీ హాస్పిటల్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పి. ఏ టి. శ్రీనివాస్ రావు.**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు,మల్లెల అజయ్ తో కలిసి హాస్పిటల్స్ పరిశీలన.**

**హాస్పిటల్స్లో నెలకొని ఉన్న సమస్యకు ఏకరవు పెట్టిన సిబ్బంది.**

**సమస్యలు సావధానంగా విన్న శ్రీనివాస్ .**

**గత ప్రభుత్వంలో నాయకులు పదేళ్ళు నిర్లక్ష్యంతో ఇబ్బందుల్లో ఆసుపత్రులు,సిబ్బంది లేమి.**

**త్వరలోనే రెండు ఆసుపత్రులకు మహర్దశ.**



**ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 19**
గత పదేళ్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యం అయిన వనం వారి కృష్ణాపురం గ్రామంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ మరియు వెటర్నరీ ఆస్పత్రులు తిరిగి ఉపయోగంలోకి తేవాలని గత ఎన్నికల ప్రచార సమయంలో భట్టి విక్రమార్క మల్లు ని కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ అభ్యర్థించగా నాటి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అందుకు అనుగుణంగా తొలుతగా ఉప ముఖ్యమంత్రి పి.ఏ శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బందిని అడిగి ఉన్న సమస్యలు తెలుసుకున్నారు,అలాగే గ్రామ పంచాయితీ కార్యదర్శిని గ్రామంలో నెలకొన్న సమస్యకు తెలియజేయాలని అడిగారు గత పదేళ్ళలో అధికారంలో ఉన్న పార్టీ నాయకులు గ్రామ అభివృద్ధిని పూర్తిగా మరిచారని, మరలా ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గ్రామంలో ఉన్న సమస్యలు తీర్చడానికి స్థానిక నాయకులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తున్నారు..అందులో భాగంగా మంగళవారం గ్రామంలో ఉన్న హ్యూమన్,వెటర్నరీ ఆస్పత్రులు మరమ్మతులు మరియు మౌలిక సదుపాయాలు కల్పనను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పి. ఏ టి శ్రీనివాస్ రావు వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు,మల్లెల అజయ్,మూడవ జోన్ ఇంచార్జీ లు మట్టా బాబురాం రెడ్డి, ఉసికల రమేష్,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు,దేవాలయ చైర్మన్ తుళ్ళూరు జీవన్ బాబు,కాకి వీరభద్రం,బత్తిన పుల్లయ్య,ఏటుకూరి శ్రీనివాస్,ఏటుకూరి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ , ఎం.ఎస్.పి.నూతన గ్రామకమిటీల ఎన్నిక"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 19,**



మునగాల: గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు మండల పరిధిలోని సోమవారం రాత్రిఆకుపాముల గ్రామంలో ఎమ్మార్పీఎస్ %ఁ% ఎం.ఎస్.పి.నూతన గ్రామకమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని ఎమ్మ్యుఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ,ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో,ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎం ఎస్ పి. మునగాల మండల అధ్యక్షులు మండలఇంచార్జ్ లంజపల్లి శ్రీను మాదిగ,ల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది, ఎమ్మార్పీఎస్,ఆకుపాముల గ్రామశాఖఅధ్యక్షులుగా తాళ్లపాక వీరబాబు,ఉపాధ్యక్షులుగా, తాళ్లపాక అర్జున్, గ్రామశాఖప్రధాన కార్యదర్శిగా తాళ్లపాక అంజి, గ్రామ శాఖ కార్యదర్శిగా,బల్లెంల దావీదు, కోశాధికారిగా,తాళ్లపాక సిద్దు, ఎన్నుకోవడంజరిగింది, ఎమ్మెస్ పి ఎం.ఎస్.పి. గ్రామశాఖ అధ్యక్షులుగా తాళ్లపాక వినోద్, ఉపాధ్యక్షులుగా మీసాల వినయ్, ప్రధానకార్యదర్శిగా, తాళ్లపాక నాగేంద్రబాబు, కార్యదర్శిగా తాళ్లపాక వినయ్, కోశాధికారిగా తాళ్లపాక ఉదయ్,లను ఎన్నుకోవడం జరిగింది,అనంతరం మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు ఒకటో తారికనా సుప్రీంకోర్టు 7 గురు జడ్జీలు వర్గీకరణను రాష్టాలు చేసుకోవచ్చు అని తీర్పును ఇస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాల సామాజిక వర్గానికి కొమ్ముఖాస్తు వర్గీకరణ చేయకుండా కాలయాపన చేయడాన్ని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో డిసెంబర్ 21న హైదరాబాదులో జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు పెద్ద ఎత్తున మాదిగ జాతిని తరలించడానికి ఈనూతన గ్రామ కమిటీలనుఏర్పాటు చేస్తున్నామన్నారు.

# ఎర్రజెండా వారసురకు మరణం లేదు

**ప్రజా ఉద్యమాలలో వారు ఎప్పుడూ బ్రతికే ఉంటారు**

**కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడ్డ నేత హరికిషన్**

**సిపిఐనేత సీనియర్ జర్నలిస్ట్ చిల్లంచర్ల హరికిషన్ సంతాప సభలో. భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే ,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:నవంబర్ 19**
కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని బలంగా నమ్మి ఆచరించేటటువంటి వ్యక్తులకు ఎన్నటికీ మరణం ఉండదని వారు భౌతికంగా మన మధ్య మరణించిన ప్రజా ఉద్యమాలలో వారు సజీవంగా ఎప్పుడు జీవించే ఉంటారని వారి నమ్మిన సిద్ధాంతాన్ని ఆశయాలను కొనసాగించడమే మనం వారికిచ్చే ఘనమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జోలకంటి రంగారెడ్డి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల నాయకుడు సీనియర్ జర్నలిస్టు చిల్లంచర్ల హరికిషన్ సంతాప సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై వివిధ పార్టీల నాయకులతో కలిసి మొదటగా హరికిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్, మాజీ కలెక్టర్ ముస్కుల వెంకటరెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, సూర్యాపేట జిల్లాగ్రంధాలయకమిటీ అధ్యక్షులు వంగవీటి రామారావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పశ్యా పద్మ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, జిల్లాకార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళ సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన,సాగర్ ఎడమకాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మునగాల పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సుంకర అజయ్ కుమార్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిపిఎం పార్టీజిల్లా కార్యదర్శివర్గసభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల కార్యకర్తలు సంతాప సభలో పాల్గొని హరికిషన్ చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తహశీల్దార్ కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 19.**
స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ మరియు రెవిన్యూ సిబ్బందితో కలిసి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర భారతదేశం చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ, ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు..ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, ప్రసన్న కుమార్, సీనియర్ అసిస్టెంట్ నాగ లక్ష్మీ, జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి రవీందర్, జాన్ పాషా,రమా దేవి,రఫీ,అబ్బాస్, ధరణి ఆపరేటర్ ప్రవీణ్, రికార్డు అసిస్టెంట్ సత్యా నందం,చైన్ మెన్ జానీ మియా, అటెండర్లు ఉపేంద్రమ్మ,నిహారిక తదితరులు ఉన్నారు.

# పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు అవకాశమివ్వొద్దు - తహశీల్దార్ సునీత



**ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 19:**
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఉష శ్రీ జిన్నింగ్ మిల్లును తహశీల్దార్ సునీత ఎలిజిబెత్ ఆకస్మిక తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతుల వద్ద పత్తి కొనుగోలు జరగాలని అలాగే సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దని అన్నారు. అంతకుముందు మిల్లులో రైతులతో మాట్లాడి ధర, విక్రయ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ప్రవేశం మొదలు తేమశాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రతో కూడిన ఆధార్ అను సంధానం, ఓటీపీ విధానాన్ని కంప్యూటర్లో ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం జిన్నింగ్ అధికారుల తో మాట్లాడి రైతులకు ఎన్ని రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమ అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, నేల కొండపల్లి మార్కెట్ కమిటీ మెంబర్ నాగేశ్వరి, జిన్నింగ్ మిల్ నిర్వాహకులు రమేష్ తదితరులు ఉన్నారు.

# అభాగ్యులకు అభయం ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 19.**
ముదిగొండ మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో లంజపల్లి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన ఉప ముఖ్యమంత్రి పి.ఏ టి.శ్రీనివాస్ భట్టి విక్రమార్క సూచనతో కుటుంబ వివరాలు సేకరించిన పి.ఏ .వారికి కావాల్సిన సదుపాయాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, మల్లెల అజయ్,జోన్ ఇంచార్జీ లు మట్టా బాబురాం రెడ్డి, ఉసికల రమేష్,మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ తాళ్ళ నాగయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంజపల్లి బుచ్చయ్య,కాలపొంగు బాలు,కొప్పుల రామయ్య,కాకి వీరభద్రం, జిల్ల సైదులు,ఏటుకూరి నాగయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రజా ఉద్యమాలలో వారు ఎప్పుడూ బ్రతికే ఉంటారు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్ 19**
మునగాల:మండలకేంద్రంలో మంగళవారం సిపిఐ పార్టీ మండల నాయకుడు సీనియర్ జర్నలిస్టు చిల్లంచర్ల హరికిషన్ సంతాప సభకు హాజరై మొదటగా హరికిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు,అనంతరం ఉద్దేశించి మహాజనసోషలిస్ట్ పార్టీ జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ,మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, లు మాట్లాడుతూ, ము నగాల పరగాన ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం కుటుంబానికి ప్రజల్లో ఆదరణ అభిమానం ఉన్నదని పర గానాలో అనేక ప్రజా ఉద్యమాలకు ఎర్రజెండా పోరాటాలకు రఘునాథం కుటుంబం నాయకత్వం వహించిందని, ఈ ప్రాంతంలో ప్రజలు ఎర్రజెండాని ఆదరించడానికి రఘునాథం గారి ఉద్యమ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని అని వార న్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, లంజపల్లి శ్రీను మాదిగ, సంతాప సభలో పాల్గొని హరికిషన్ చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

